




# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 3 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 1







## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి

-జైల్ బరోకు సిపిఎం సంపూర్ణ మద్దతు...

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

భానుపురి /సూర్యాపేట టౌన్



నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని, ఈ జైల్ బరో ఉద్యమానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజే స్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిఎ ి లుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం, ప్రజా సంఘాల జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని.మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభు త్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుంద న్నారు అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతు లను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు. భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షలకోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లో రాస్తారోకో ( జైల్ భరో) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జైల్ బరోలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.






## చలో హైదరాబాద్ బస్ భవన్ ముట్టడిని విజయవంతం చేయండి

భానుపురి /సూర్యాపేట టౌన్

ఈ నెల 4 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్ భవన్ ముందు జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈదుల శంకరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టిసి లో పనిచేసిన ఉద్యోగస్తుల భార్యాభర్తలకు సూపర్ లగ్జరీ లో ఉచిత ప్రయాణం,2017 నుండి 2021 సంవత్సరమునకు పి అర్ సి కి సంబంధించిన ఏరియాస్ ఇప్పించుట, తార్నాక హాస్పటల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచడం, 15 డిస్పెన్సరీ లో డాక్టర్లు కోరిన విధంగా మందులు సరఫరా తో పాటు ఇతర సమస్యల సాధనకై జరుగు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రమాణ స్వీకారం చేసిన సూర్యాపేట ఆర్యవైశ్యులు

భానుపురి /హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య యువజన విభాగం లో సూర్యాపేట కు చెందిన వెంపటి శబరినాథ్, సోమా ప్రవీణ్ కుమార్, యమా సంతోష్ కుమార్ లు చోటు దక్కడం తో ఆదివారం హైదరాబాద్ లోని లక్డి కపూర్ శ్రీ వాసవి సేవా కేంద్రం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య యువజన విభాగం ప్రమాణస్వీకార మహోత్సవంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,మాజీ రాజ్య సభ సభ్యుడు టి.జి.వెంకటేష్ ముఖ్య అతిథిలు గా పాల్గొన గా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులుగా వెంపటి శబరినాథ్, సోమా ప్రవీణ్ కుమార్ కార్యదర్శిగా యామా సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భముగా పలువురు రాష్ట్ర,జిల్లా ,పట్టణ ఆర్యవైశ్య మహాసభ నాయకులతో పాటు శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు...

## ప్రజా, కార్మిక, కర్షక సమస్యలపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు

భానుపురి/సూర్యాపేట టౌన్




ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే ప్రతి సమస్యపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు అన్నారు. ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఆదివారం స్థానిక ధర్మ బిక్షం భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటియుసి సూర్యాపేట మూడవ జిల్లా మహాసభలు ఉత్సాహవంతంగా జరిగాయని 5100 సభ్యత్వాలు పూర్తి చేసుకోగా 350 మంది ప్రతినిధులతో సభ విజయవంతంగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ లిమిటేషన్ ఎత్తివేసి అందరికీ వర్తించేలా చూడాలన్నారు. చిన్న పెద్ద పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే చివ్వెంల మండలం రావుస్ ఫార్మా కంపెనీలో నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈ విషయమై లేబర్ కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎల్నీఓ ప్రభావంతో వర్షాభావ పరిస్థితి నెలకొన్నందున తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు ప్రాజెక్టుల్లో ఉన్న నీటితో చెరువుల ను నింపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500 లు, ఆటో కార్మికులకు నెలకు పదిహేను వేల జీవనభృతి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం సూర్యాపేట రైలు మార్గం ప్రజలకు కలగానే మిగిలిందని బుల్లెట్ ట్రైన్ విషయంలో అలైన్మెంట్ మార్చడం సరికాదని మొదట అనుకున్న ప్రకారంగా నార్కెటపల్లి నకిరేకల్ సూర్యాపేట మీదుగా అమరావతి అలైన్మెంట్ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ బుల్లెట్ ట్రైన్ రాకతో సూర్యాపేట ప్రాంతంపారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవే కాకుండా ఇంకా అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు.

## అక్రమాలను ఎత్తిచూపినందుకే తప్పుడు ప్రచారాలు

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి




బిల్లుల పరంగా జరిగిన అవకతవకలను ప్రశ్నించి నందుకే తనపై కొందరు నిరాధార ఆరోపణలు చేసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు., ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తున్న తనపై కావాలనే కొందరు దురుద్దేశంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గత కొన్ని రోజులుగా తనపై, కార్యాలయంపై సోషల్ మీడియా మరియు కొన్ని వర్గాల్లో వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అన్ని నిబంధనల ప్రకారమే జరిగాయని వివరించారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను మెరుగుపరచడానికి, అక్రమాలను అరికట్టడానికి కృషి చేస్తున్నానని అన్నారు. అందుకే తనపై కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తూ, రాష్ట్రంలోనే మన సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాలలో ముందు ఉండేలా కృషి చేస్తున్నామని డి ఎం హెచ్ ఓ తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని, అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు.తనపై వస్తున్న ఫిర్యాదుల న్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అవసరమైతే సమగ్ర విచారణకు సిద్ధమని, నిజాలు నిగ్గు తేలాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని, ఎవరి ఒత్తిళ్లకు లొంగేది లేదని స్పష్టం చేశారు. ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని, అవినీతికి తావులేకుండా చూస్తానని డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

## 40 వసంతాల పిదప అ (పూర్వ) విద్యార్థుల కలయిక-ఆనందాల వేడుక

భానుపురి/సూర్యాపేట టౌన్




40 సంవత్సరాల తర్వాత 1985-86 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు స్థానిక శ్రీ సరస్వతి విద్యా నిలయం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో స్థిరపడిన ఆనాటి స్నేహితులు సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి కలుసుకోవడంతో, ప్రతి ఒక్కరిలో ఉద్వేగ, ఆనంద క్షణాలు వెల్లి విరిసాయి. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ డి మురళీధర్ రెడ్డి, అనంతుల కృపాకర్, గాలి రమేష్, యామా నూతన్, గుడిపాటి శ్రీదేవి నిర్వహించగా, నాటి గురువులతో బోధన మధురస్మృతులను పంచుకొని ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి శ్రీ సరస్వతీ విద్యా నిలయం (ఆంగ్ల మాధ్యమం) సెక్రటరీ/కరస్పాండెంట్ పర్వతం శ్రీధర్ కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్, సామాజికవేత్త గుండా రమేష్, జిల్లా పాఠశాలల అభివృద్ధి సంఘం సంచాలకులు పి నరేంద్రరావు లు విచ్చేయగా, నాటి పూర్వ గురువులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ప్రకటించారు.